

వదిలేసిన వాహనాలను తీసుకెళ్లాలి : ఎస్పీ

కామారెడ్డి టౌన్, మే 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వదిలేసిన, పట్టుబడిన వాహనాలను యజమానులు గుర్తించి సరైనా పత్రాలను చూపించి తీసుకెళ్లాలని లేనియెడల వాటిని చట్టపరమైన ప్రక్రిలో భాగంగా నిర్ణయించిన రోజున వేలం వేయడం జరుగుతుందని ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం పోలీసుశాఖ కార్యాలయంలో 211 ద్విచక్రవాహనాలు, 3 త్రీవీలర్లు, 3 ఫోర్ వీలర్ వాహనాలు ఉన్నాయన్నారు. యజమానులు తమ వాహనాలను తీసుకెళ్లాలన్నారు. పోలీసు మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి నవీన్ కుమార్ 87125 25970, 87126 86111ను సంప్రదించాలని తెలిపారు.

స్థానిక ఎన్నికలు ఎప్పుడో?



కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయం

- ఎన్నికలపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోని ప్రభుత్వం
- ఏడాదిగా ఎదురు చూస్తున్న నాయకులు
- పంచాయతీ, పరిషత్ ఎన్నికలు మరింత ఆలస్యం
- ఆశావహులకు తప్పని ఎదురుచూపులు
- రిజర్వేషన్లపై స్పష్టత వచ్చిన తర్వాతే ఎన్నికలకు
- ఎన్నికల ఏర్పాట్లు పూర్తిచేసి సిద్ధంగా ఉన్న యంత్రాంగం
- ప్రత్యేకాధికారుల పాలనలోనే పంచాయతీలు

కామారెడ్డి, మే 17(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమైన ఆశావహులకు మరికొంత కాలం ఎదురు చూపులు తప్పేలా లేవు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఏ క్షణమైన నోటిఫికేషన్ విడుదల కావచ్చనే సంకేతాలు పలుమార్లు వెలువడడంతో ఆశావహులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. రిజర్వేషన్‌లు ఖరారు కాగానే ఎన్నికల బరిలోకి దిగేవిధంగా చర్యలు చేపట్టారు. కాగా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలంటూ ఎమ్మెల్యేలు కూడా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను అలర్ట్ చేశారు. త్వరలో స్థానిక ఎన్నికల షెడ్యూల్ వస్తుందని అందరూ భావిస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల కల్పనకు చట్టబద్ధత తీసుకురావాలని నిర్ణయించిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు.

ఏడాదిగా ఎదురు చూపులు

పంచాయతీ, జడ్పీ, మండల పరిషత్‌లు, మున్సిపాలిటీలు ప్రత్యేకాధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. గ్రామ పంచాయతీల పదవికాలం 2024 ఫిబ్రవరిలో ముగియగా అప్పటి నుంచి పంచాయతీలు ప్రత్యేకాధికారుల పాలనలోనే ఉన్నాయి. జడ్పీ, మండల పరిషత్‌లు కూడా గత ఏడు నెలలుగా ప్రత్యేకాధికారుల పాలనలోనే కొనసాగుతున్నాయి. ఈ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై ఆశావహులు ఏడాదిగా ఎదురు చూస్తున్నారు. మొదట పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీలు ఆ తర్వాత మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని రెండు నెలల కిందట అధికార వర్గాలతో పాటు రాజకీయ వర్గాలు సైతం భావించాయి. ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించే ఆర్‌ఓలు, ఏఆర్‌వోలకు శిక్షణ తరగతులు కూడా పూర్తి చేశారు. ఓటింగ్ కోసం ఓటర్ల జాబితాలు, బ్యాలెట్ బాక్సులు, పేపర్లు సిద్ధం చేశారు. ఎన్నికల సామగ్రిని సిద్ధం చేసుకునే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణమైనా విడుదల కావచ్చని ప్రచారం జరిగింది.

రిజర్వేషన్‌లపై స్పష్టత వచ్చాకే..

రెండు నెలల క్రితం స్థానిక ఎన్నికలపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం వ్యవహరించిన హడావిడి చూస్తే ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ కావడమే మిగిలిందనే విధంగా ఉండడంతో ఆశావహుల్లో ఉత్సాహం ఉరకలేసింది. పంచాయతీ ఎన్నికలకు కొందరు ఎన్నికల బరిలో ఉండేలా ఇది వరకే ఆ పదవుల్లో కొనసాగిన వారితో పాటు కొత్త ఆశావహులు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేయాలనే ఆలోచనతో ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు కొనసాగించిన విషయం తెలిసిందే. యువత, మహిళల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేసుకున్నారు. బీసీ రిజర్వేషన్‌లు ఖరారు అయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించాలని నిర్ణయించడంతో ఆశావహులు ఒక్కసారిగా నిరుత్సాహానికి గురయ్యారు.

535 జీపీలు.. 4,686 వార్డులు

జిల్లాలోని 535 గ్రామ పంచాయతీల పరిధిలో 4,686 వార్డుల్లో కలిపి మొత్తం 6,36,362 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషుల ఓట్లు 3,06,560 ఉండగా మహిళలవి 3,29,787 ఓట్లు, 15 మంది ఇతరుల ఓట్లు ఉన్నాయి. మొత్తం పోలింగ్ కేంద్రాలు 4,705 ఉండగా గ్రామాల్లో 650 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. 200ల మంది ఓటర్లు ఉండే పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్, ఒక పోలింగ్ అధికారులను నియమించారు. 201 నుంచి 400 మంది ఓటర్లు ఉండే చోట ఒక ప్రిసైడింగ్, ఇద్దరు పోలింగ్ అధికారులు ఉండనున్నారు. 401-650 మంది ఓటర్లు ఉన్న దగ్గర ఒక ప్రిసైడింగ్, ముగ్గురు పోలింగ్ అధికారులు విధులు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ ప్రక్రియ అంతా మూడు నెలల క్రితమే పూర్తి చేశారు.

పరిషత్ ఓట్లు 6,53,130

జిల్లాలోని 25 జడ్పీటీసీ, 237 ఎంపీటీసీ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు తుది ఓటరు జాబితాను రెండు రోజుల క్రితం అధికార యంత్రాంగం ప్రకటించింది. జిల్లాలో మొత్తం జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 6,53,130 ఉన్నాయి. ఇందులో మహిళలవి 3,38,941 ఓట్లు ఉండగా పురుషులవి 3,14,173 ఓట్లు ఉన్నాయి. ఇతరులవి 16 ఓట్లు ఉన్నాయి. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఓటర్లలో మహిళలే అధికంగా ఉన్నారు. పురుషుల కంటే మహిళ ఓట్లు 24,768 ఓట్లు ఉన్నాయి. వీటితో పాటు పోలింగ్ కేంద్రాలను సైతం గుర్తించారు. మొత్తం పోలింగ్ కేంద్రాలు 1286 ఉన్నాయి. ఇలా ఓటరు జాబితాతో పాటు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ తరగతులను సైతం మూడు నెలల కిందటే పూర్తి చేశారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది.

పల్లెలో కుంటుపడుతున్న అభివృద్ధి

పంచాయతీల్లో ప్రత్యేక పాలన కొనసాగుతోంది. గత ఏడాదిలో సర్పంచ్‌లతో పాటు జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవికాలం ముగిసింది. ప్రత్యేక పాలన గడువు సైతం ముగియడంతో మరోసారి ప్రభుత్వం పెంచింది. ప్రత్యేకాధికారులుగా మండల స్థాయి అధికారులే ఉండడంతో వారి కార్యాలయంలోని పనుల్లోనే బిజీగా ఉండడంతో పంచాయతీ పాలన అదనపు భారం అవుతుందని పలువురు అధికారులు వాపోతున్నారు. కొందరికి రెండేసి గ్రామాలు ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాలపై పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయలేక పోతున్నారు. పంచాయతీ కార్యదర్శులపైనే బారం పడుతోంది. ఏ పని ఉన్న పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. నిధులు కూడా లేకపోవడంతో చిన్నచిన్న పనులు కూడా చేయించలేకపోతున్నామని కార్యదర్శులు వాపోతున్నారు. కొందరు ఆశావహులు చిన్నచిన్న పనులకు సొంతగానే ఖర్చులు చేస్తున్నారు. లైట్లు వేయడం, రోడ్లపై మొరం వేయించి మరమ్మతులు చేయడం వంటి పనులు చేస్తున్నారు.


ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చిన్న పిల్లలపై లైంగిక వేధింపుల
నిరోధక చట్టంపై అవగాహన కల్పించాలి

సదాశివనగర్, మే 17(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై, చిన్నారులపై వేధింపుల నిరోధక చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సీఐ సంతోష్‌కుమార్, ఎస్సై రంజిత్ అన్నారు. శనివారం మోడల్ పాఠశాలలో జరుగుతున్న కామారెడ్డి జిల్లా ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థుల్లో సెల్‌ఫోన్ వాడకం అధికంగా జరుగుతుండటం, రైతు కుటుంబాల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహన కలిగించకపోవడంతో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. మైనర్ బాలికలపై లైంగిక వేధింపుల చట్టం లాంటి శిక్షలకు గురైతే భవిషత్తు ఏమవుతుందో ప్రతీ ఒక్కరికి వివరంగా తెలియజేస్తే చాలా వరకు ఇలాంటివి నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యోసఫ్, షీటీం, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాలతోనే మీ గ్రామానికి వచ్చా..

జిల్లా సీనియర్ న్యాయాధికారి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి

భిక్కనూరు, మే 17(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ఆదేశాలతోనే మీ ర్యాగట్లపల్లి గ్రామానికి వచ్చానని జిల్లా సీనియర్ న్యాయాధికారి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.నాగరాణి అన్నారు. శనివారం జిల్లాలోని పోలీసుస్టేషన్‌లో ఒక్క కేసు కూడా లేని ర్యాగట్లపల్లి గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కాసేపు ముచ్చటించి వారి క్షేమ సమాచారాలను, పంటలు, కేసులు లేని గ్రామంగా ప్రకటించినప్పటి నుంచి ఏమైనా పరిస్థితులు మారాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఏదైనా సమస్య వస్తే పెద్దది కాకుండా కులమతాలకు అతీతంగా సమన్వయంతో సమస్యను గ్రామంలోనే పరిష్కరించుకోవడం మీ ఐకమత్యానికి నిదర్శనమని కొనియాడారు. ఈ ఐకమత్యమే మీ గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా నిలబెట్టిందని అభినందించారు. కూరగాయల సాగు చేస్తూ మారుమూల గ్రామంలో ఉండే మీరు ఇప్పటికీ పెద్దలకు గౌరవిస్తూ ఒకే మాటపై ఉండటం సంతోషకరమన్నారు. ముమ్ముందు సైతం ఇదే ఐక్యతను ప్రదర్శించాలని సూచించారు. ఈ మేరకు ఆమెను గ్రామస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ పర్యవేక్షకుడు చంద్రసేన్, సాయిప్రణీత్, గ్రామపెద్దలు నరేందర్‌రెడ్డి, సిద్ధిరాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, రత్నం, కుంటయ్య, రవి, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


ర్యాగట్లపల్లిలో మాట్లాడుతున్న న్యాయాధికారి నాగరాణి


తలమడ్లలో మంజూరు పత్రాలను అందజేస్తున్న దృశ్యం

పేదోళ్ల ఆత్మ గౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి

రాజంపేట, మే 17(ఆంధ్రజ్యోతి): పేదోళ్ల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తలమడ్ల, ఆరేపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదోళ్ల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ పథకం నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం, కార్యదర్శి ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవరెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, అంకం రాజు పాటిల్, దిలీప్, నర్సింలు, శివకుమార్, శ్యాంగౌడ్, శ్రీనివాస్ గౌడ్, పిర్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

గడికోట అందాలు చూసొద్దాం..



దోమకొండలోని గడికోట

- 39 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న దోమకొండ కోట
- చెక్కు చెదరని 400 సంవత్సరాల శిల్పకళ
- సినీ నటుడు రాంచరణ్, ఉపాసనల నిశ్చితార్థంతో పేరుకెక్కిన గడికోట
- కోట అందాలను చూడడానికి తరలివస్తున్న పర్యాటకులు

దోమకొండ, మే 17(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే దోమకొండ గడికోటకు ప్రత్యేక స్థానం ఉంది. మాజీ కేంద్ర మంత్రి చిరంజీవి (సినీ నటుడు) కుమారుడు సినీ హీరో రాంచరణ్, దోమకొండ గడికోట వారసులు అపోలో హాస్పిటల్ చైర్మన్ కానినేని ఉమాపతిరావు మాజీ ఐఏఎస్ అధికారి కుమారుడు కామినేని అనిల్ కుమార్ శోభనల కుతూరు ఉపాసన నిశ్చితార్థం దోమకొండ గడికోటలో జరిగింది. ఆ రోజు నుంచి కోట జిల్లా, రాష్ట్ర దేశ స్థాయిలో ప్రసిద్ధికెక్కింది. రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాలు ఏర్పాటు చేయడంతో నూతనంగా ఏర్పడ్డ కామారెడ్డి జిల్లా కేంద్రం నుంచి 18 కిలో మీటర్ల దూరంలో ఈ కోట ఉంది. 39 ఎకరాల కోట చుట్టూ కందకంతో పాటు కోటలో సుమారు 400 సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయంతో పాటు అద్దాల బంగ్లా, శిల్పకళ వైభవం, బురుజులు, రాణి మందిరంతో పాటు ఔర అనిపెంచేలా పర్యాటకులని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

దోమకొండ నుంచే పాలన

సంవత్సరాల చరిత్ర గల కామినేని వంశస్థులు మొదట్లో దోమకొండ కేంద్రంగా పాలన కొనసాగించారు. కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు, రాజంపేట, భవానిపేట, ఉప్పల్‌వాయి, పెద్ద మల్లారెడ్డిలను ఈ వంశస్థుల్లో ఒకొక్కరు ఏలినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. కామినేని వంశానికి చెందిన మొదటి సంస్థాన వారసుడు రాజన్నచౌదరి దోమకొండ కోటను తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, మెదక్, రంగారెడ్డి, జిల్లాలను గతంలో కామినేని రాజులు(దొరలు) పాలించారు. ఇక్కడి కోట నుంచి భిక్కనూర్, సిద్ధరామేశ్వర ఆలయం వరకు సొరంగ మార్గం ఉన్నట్లు సమాచారం. కోట చుట్టూ అత్యంత భద్రత ఉండే విధంగా కోట చుట్టూ బురుజులు, దోమకొండ మండల కేంద్రంలో సైతం బురుజులు నిర్మించారు. అలాగే తూర్పు, పడమరలో రెండు వైపులా దృఢమైన దర్వాజాలను నిర్మించారు. కోటలో వెంకటపతి భవనం, మహాదేవుడి ఆలయం, ప్రత్యేక సమావేశాల గది, దర్బార్ హాల్, వివిధ రకాల కట్టడాలు అందాలు ఆకట్టుకుంటున్నాయి. కోటలోని మహాదేవుని ఆలయం (శివాలయం) కట్టడం ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. కోటలో మహాదేవుని ఆలయం కాకతీయుని పాలనలో నిర్మాణం జరిగినట్లు ఆలయ ప్రారంభోత్సవానికి రుద్రమదేవి ఇక్కడికి వచ్చినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఈ ఆలయాన్ని పురవాస్తుశాఖ ఆధ్వర్యంలో పునఃనిర్మించారు. దోమకొండ సంస్థానాన్ని 1948 సెప్టెంబరు 15న భారత ప్రభుత్వంలో విలీనం చేశారు. దశబ్దాలు గడుస్తున్నా కోట మాత్రం ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉండి పర్యాటకులను ఆకట్టుకుంటోంది. ప్రతీ సంవత్సరం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శివరాంమదిర్, ఆలయం నుంచి బస్టాండ్ వరకు రథాల కార్యక్రమం నిర్వహిస్తుండంతో దోమకొండ శివరాత్రి రోజున ఒక ప్రత్యేకతను చాటుతోంది. పండుగను పురస్కరించుకుని కామినేని వంశస్థుల తో పాటు రాంచరణ్, ఉపాసనలు మహాదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తారు. సాయంత్రం సమయంలో శివాలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టేజ్‌లో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థులు, కళాకారులచే నాట్యాలు, డ్యాన్సులు నిర్వహిస్తారు. అలాగే దోమకొండకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులచే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కామినేని వంశస్థుల చేతుల మీదుగా ప్రోత్సాహ బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు కామారెడ్డి జిల్లాలోని దోమకొండ, బీబీపేట, భిక్కనూర్, మాచారెడ్డి, కామారెడ్డి, మండలాలతో పాటు కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, ముంబాయి నుంచి ప్రజలు భారీగా తరలి వస్తారు.


రాజ భవనం


శివాలయం


గడికోట ముఖ ద్వారం

కోటకు మార్గం ఇలా..

హైదరాబాద్ నుంచి కామారెడ్డి వైపు వచ్చే పర్యాటకులు బస్సు, కారులో వస్తే భిక్కనూర్ మండలం బీటీఎస్ వద్ద నుంచి 5 కిలో మీటర్ల దూరం ఉంటుంది. నాందేడ్, మహారాష్ట్ర నిజామాబాద్ వైపు నుంచి వచ్చే వారు రైలు, లేదా బస్సులో కామారెడ్డి వరకు రావచ్చు. అక్కడి నుంచి దోమకొండ కోట 18 కిలో మీటర్లు ఉంటుంది. ఆర్టీసీ బస్సులు, ఆటోలు అందుబాటులో ఉంటాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు వరకు సందర్శకులను కోటలోకి అనుమతిస్తారు.

స్కూల్ బస్సుల ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

● బడి పిల్లల భద్రతపై రాజీ లేదు
● జిల్లా రవాణాశాఖ అధికారి ఉమామహేశ్వర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వర్‌రావు

బోధన్‌రూరల్,మే17(ఆంధ్రజ్యోతి): స్కూల్ బస్సుల ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బడి పిల్లల భద్రతపై రాజీ పడే ప్రసక్తే లేదని జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రావు అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని ఇందూర్ పాఠశాలలో ట్రస్మా ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ, ట్రాఫిక్ శాఖ సంయుక్తంగా ప్రైవేటు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలకు, బస్సు డ్రైవర్లకు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రమాదాల నివారణకు డ్రైవర్ల బాధ్యత, పాఠశాల యాజమానుల సహకారం మొదలైన అంశాల గురించి ఆయన వివరించారు. ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల మేరకు తమ బస్సులను నడిపించాలన్నారు. అనంతరం అగ్నిమాపక శాఖ అధికారులు అనుకోకుండా అగ్నిప్రమాదం సంభవిస్తే ఎలా కాపాడుకోవాలో ప్రత్యక్షంగా ఆరు బయట చేసి చూపించారు. ఆక్సిడెంట్, వీడియో క్లిప్పింగ్ ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శింపజేసి బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బోధన్ ఎంవీఐ శ్రీనివాస్, అగ్నిమాపక శాఖ అధికారి సుభాష్, ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, కార్యదర్శి సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు వై.శ్రీనివాస్, బోధన్ అధ్యక్షులు హరికృష్ణలతో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, బస్సు డ్రైవర్లు, క్లీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల క్రయ విక్రయాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

● ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రేయ



ఎడపల్లిలో ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంఏఓ

ఎడపల్లి, మే17(ఆంధ్రజ్యోతి):ఎడపల్లి మండలంలోని ఎడపల్లి, జైతాపూర్, జానకంపేట సహకార సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రేయ, మండల వ్యవసాయ అధికారి సిద్ది రామేశ్వర్ అన్నారు. శనివారం మండలంలోని ఎడపల్లి, మంగల్‌పాడ్, ధర్మారం, కుర్నాపల్లి గ్రామాలలో సహకార సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాల్లో ఉన్న ఎరువుల నిల్వలను వారు సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సహకార సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాల్లో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలో భాగంగా అన్ని రకాల ఎరువులను, స్టాక్ రిజిస్టర్, గ్రౌండ్ బ్యాలెన్స్‌లకు సరిపోయిందా లేదా అని పరిశీలించడం జరిగిందన్నారు. ఎరువులు క్రమ పద్దతిలో అమర్చాలని, ఎరువులు సరిపడా ఉండేట్టు చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని సేల్స్ మెన్‌లకు సూచించడం జరిగిందన్నారు. ఎరువులు కొన్న ప్రతి రైతుకు రశీదు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సహకార సంఘం సేల్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నవీపేటలో రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి

నవీపేట,మే17(ఆంధ్రజ్యోతి): నవీపేట ప్రధాన రైల్వే గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని మండల బీజేపీ అధ్యక్షులు సరిన్ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌ను కోరారు. శనివారం హైదరాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. నవీపేటలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని ఎంపీ ధర్మపురి అరవింద్ హామీ ఇచ్చినట్లు సరిన్ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నవీపేట,మే17(ఆంధ్రజ్యోతి): నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జగ్గారావు ఫారం సమీపంలో శుక్రవారం రాత్రి బైక్ వెళ్తున్న వ్యక్తికి అడవి పందులు అడ్డురావడంతో బైక్ అదుపు తప్పి కింద పడగా ఎడపల్లి మండలం పోచారంకు చెందిన సుంకరి పోచయ్య(46)అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్ఐ వినయ్ తెలిపారు. నవీపేటలో జరిగిన వారంతపు సంతకు బైక్‌పై సుంకరి పోచయ్య వెళ్లాడని అదే రోజు రాత్రి బైక్‌పై తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా జగ్గారావు ఫారం సమీపంలో అడవి పందులు అడ్డురావడంతో బైక్ అదుపు తప్పి కింద పడగా తలకు తీవ్ర గాయాలయ్యాయని ఆయన పేర్కొన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారని, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైతును రాజును చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

● వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి

మెండోర , మే 17(ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రభుత్వంలో రైతును రాజును చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వేల్పూర్ మార్కెట్ కమిటి చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం రుద్రూర్ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ అనుసంధానంతో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేల్పూర్ మార్కెట్ కమిటి చైర్మన్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు చేప్పే అవగాహన అంశాల విషయాలు తప్పకుండా పాటించాలని, తక్కువ యూరియా వాడుతూ సాగు ఖర్చును తగ్గించాలని, అనవసరం మేరకు రసాయనాలను వినియోగించలేని పంట మార్పిడి పాటించాలని సూచించారు.సుస్థిరా ఆదాయాన్ని పొంది, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలను తప్పకుండా రైతులు పాటించాలని కోరారు.ఈకార్యక్రమంలో ఆర్‌ఈఏసీ మెంబర్ కొటపాటి నరసింహానాయుడు, సొసైటీ చైర్మన్ మచ్చర్ల రాజారెడ్డి, శాస్త్రవేత్తలు రాజుకుమార్, అమల, అంజయ్య, వ్యవసాయ అధికారి వైష్ణవ్, ఉద్యాన అధికారి వినాయక, పశువైద్యాధికారి గౌతమ్‌రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మెండోరలో మాట్లాడుతున్న నాయకులు

పెర్కిట్‌లో జీలుగ విత్తనాల పంపిణీ



పెర్కిట్‌లో జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్న వినయ్‌రెడ్డి

ఆర్మూర్ రూరల్, మే17(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ సొసైటీలో శనివారం సబ్సిడీపై జీలుగ విత్తనాలను రైతులకు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు 10వేల క్వింటాళ్ల జీలుగ విత్తనాలు వస్తే ఇప్పటి వరకు 7500 క్వింటాళ్లు ఆయా మండలాలలో పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బోజారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్, మాజీ కౌన్సిలర్లు రవిగౌడ్, ప్రసాద్, నాయకులు మానేటి లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్ సొసైటీ ఆధ్వర్యంలో: ఆలూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయశాఖ సంఘం ఆధ్వర్యంలో శనివారం మచ్చర్ల, దేగాం, ఆలూర్ గ్రామాలలో సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్ జీలుగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, ఏడీఏ విజయలక్ష్మీ, ఏవో రాంబాబు, సొసైటీ డైరెక్టర్లు కల్లెం భోజారెడ్డి, బార్ల సంతోష్‌రెడ్డి, లింగు గోవర్ధన్, కల్లెం సాయిరెడ్డి, ప్రమోద్ కుమార్, ఆరే రాజేశ్వర్, నర్సారెడ్డి, కట్ట నర్సయ్య, గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్, సీఈవో మల్లేష్ సిబ్బంది పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణలో శనివారం రైతులకు సొసైటీ చైర్మన్ బద్దం అశోక్‌రెడ్డి జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. రైతులకు 50 శాతం సబ్సిడీలపై 30 కిలోల బస్తా రూ2137లకు చెల్లించి విత్తనాలు తీసుకువెళ్లాలని రైతులను కోరారు. ఒకబస్తా జీలుగ విత్తనాలు రెండున్నర ఎకరాలకు సరిపోతుందని తెలిపారు. రైతులు ఆధార్‌కార్డు, పట్టాపాస్‌పుస్తకాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి హరీష్‌కుమార్, ఏఈవో శ్రీలత, సంఘ సభ్యులు భూమారెడ్డి, ముత్యాల లక్ష్మణ్,కుంటఅశోక్, పాల మల్లేష్, ఏఎంసీ డైరెక్టర్ మహిపాల్,కార్యదర్శికాశీరాం,సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ముప్కాల్, మే17(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంపల్లి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో జీలుగు విత్తనాలను సొసైటి చైర్మన్ జక్క రాజేశ్వర్ రైతులకు రాయితీపై జీలుగు విత్తనాలను శనివారం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో జీలుగు విత్తనాలను అందజేస్తుందని రసాయన ఎరువులను తగ్గించి జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చంద, రవి, సాగర్, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

భీమ్‌గల్ రూరల్, మే17(ఆంధ్రజ్యోతి): కారెపల్లి హను మాన్ తండాకు చెందిన గణపతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. అదే విధంగా తాళ్లపల్లి గ్రామానికి చెందిన మోహన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను సునీల్‌రెడ్డి పరా మర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు న్నారు.

నల్లూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ముప్కాల్, మే17(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని నల్లూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు కావడంతో శనివారం కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయాధికారి

ఆర్మూర్ రూరల్ , మే17(ఆంధ్రజ్యోతి):అంకాపూర్‌లో పొద్దుటూరి సదానంద్‌రెడ్డి వృద్ధాశ్రమాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్‌భాస్కర్‌రావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లా డుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను చూడాల్సిన బాధ్యత కన్నపిల్లలపై ఉం దన్నారు. వృద్ధాప్యంలో వారిని ప్రేమగా చూడాలని వృద్ధులు చిన్నపిల్లల మనస్థత్వం కలిగి ఉంటారని వారిని గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీడియేషన్ సెంటర్ ప్రతినిధులు , బాబాగౌడ్, నివేదిన్ గుజరాతి, అశోక్, సుదర్శన్‌గౌడ్, మేనేజర్ రాజన్న, న్యాయసేవ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ

ముప్కాల్, మే17(ఆంధ్రజ్యోతి):ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసి డింగ్ కాపీలను శనివారం వేల్పూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ జైడి చంద రవి లబ్ధిదారులకు అందజేశారు. ప్రొసిడింగ్ కార్డులను మంజూరు చేయిం చిన నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌ఖేత్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు బద్దం సాగర్, పంచాయితీ సెక్రటరీ రాజు, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు నర్సారెడ్డి, లక్ష్మణ్, తిరుపతి రెడ్డి, మహిపాల్, గంగారెడ్డి, కిశోక్, రాజరెడ్డి, నడ్పిబావన్న, తదితరులు పాల్గొన్నారు.

జులై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలి

ఎడపల్లి, మే17(ఆంధ్రజ్యోతి):పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న చేపట్ట దలచిన దేశ వ్యాప్త సమ్మె వాయిదా పడడంతో జులై 9న సమ్మె చేపడుతున్నట్లు గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు జొగ్గరి పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్‌నాయకులు లక్ష్మీ,మల్లమ్మ, గంగారాం ఉన్నారు.

ఎంపీ నిధులతో సంఘ భవన నిర్మాణ పనులకు భూమి పూజ

కమ్మర్‌పల్లి,మే 17: (ఆంధ్రజ్యోతి)మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంవద్ద సంఘభవన నిర్మాణ పనులకు శనివారం గౌడసంఘ సభ్యులు,బీజేపీ నాయకులు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రెంజర్ల గంగాధర్, చింత ప్రవీన్, వడ్ల మోహన్, కే శేఖర్, కొత్తపల్లి గణేష్, గౌడ సంఘ సభ్యులు శేఖర్, ఇటిక్యాల ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

మేకల సంతలో తాగునీటి ఏర్పాటు



నవీపేట మేకల సంతలో క్రయ, విక్రయదారులకు తాగునీటి వసతి ఏర్పాటు చేసిన దృశ్యం

నవీపేట,మే17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ప్రతి శనివారం జరిగే మేకల సంతలో గ్రామ పంచాయతీ అధికారులు తాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్, మహరాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి మేకల సంతకు పెద్ద ఎత్తున క్రయ, విక్రయదారులు వస్తుంటారు. ప్రతి శనివారం సంతకు 10 నుండి 15వేల వరకు మేకలు, గొర్రెలు సంతకు తరలిస్తుంటారు. సంతలో తాగునీటి ఏర్పాటు లేకపోవడంతో జీవాలతో పాటు అమ్మకందారులు, కొనుగోలుదారులు సైతం తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారు.ఈ నెల 11న ఆంధ్రజ్యోతి దినపత్రికలో "మేకల సంతలో తాగునీటి కొరత" అనే వార్తకు గ్రామ పంచాయతీ అధికారులు స్పందించారు. సంతకు వచ్చిన అమ్మకందారులు, కొనుగోలుదారులకు డబ్బాలలో చల్లటి తాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. అలాగే సంతకు తరలించిన జీవాలకు సైతం ప్లాస్టిక్ డబ్బాలలో తాగునీటిని అందుబాటులో ఉంచారు. మేకల సంతలో తాగునీటి వసతి ఏర్పాటుకు కృషి చేసిన ఆంధ్రజ్యోతి దినపత్రికకు మేకల అమ్మకందారులు, కొనుగోలుదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాఫిక్ రూల్స్, చట్టాలపై అవగాహన



అంబంలో హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

కోటగిరి,మే17(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో శనివారం ట్రాఫిక్ రూల్స్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయన్న మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్‌లో ప్రాణపాయం నుంచి తప్పించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ వేదికగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని యువకులు ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిస కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసలై డబ్బులు పొగొట్టుకుని ఆత్మహత్య చేసుకుంటూ కుటుంబాలలో తీరని వేదన మిగిలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అనంతరం రుద్రూరు మండల కేంద్రంలో ట్రాఫిక్ రూల్స్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగారాం, సాయిలు, లింగం, చిట్టిబాబు, పోలీసు సిబ్బంది సురేష్, రాజు, గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాయిదా

నవీపేట,మే17(ఆంధ్రజ్యోతి): ఈ నెల 20న జరిగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె తాత్కాలికంగా వాయిదా పడిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాయక్‌వాడి శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను వచ్చే జూలై 9కి వాయిదా వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కార్మిక వర్గం, అసంఘటిత కార్మికులు, రైతు సంఘాల నిర్ణయం మేరకు ఈ సార్వత్రిక సమ్మె వాయిదా వేయడం జరిగిందని అఖిల భారత కార్మిక సంఘాలు స్వాతంత్ర ఫెడరేషన్‌లో తెలిపినట్లు ఆయన వివరించారు.

తడిసిన వరిధాన్యం

ఆర్మూర్‌టౌన్, మే 17(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని దోబీఘాట్, పిప్రి రోడ్డులలో గల వరిధాన్యం అకాలవర్షానికి తడిసిపోయింది. శుక్రవారం అర్ధరాత్రి అకాలవర్షం రావడంతో ఆరబెట్టి ఉంచిన వరిధాన్యం తడిసిపోయింది. దీంతో రైతులు భయాందోళనకు గురవు తు న్నారు. తడిసి ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకున్నారు. మళ్లీ అకాలవర్షం వస్తే నష్టం వాటిల్లు తుందని అధికారులు వరిధాన్యాన్ని కొనుగోలు అయ్యేలా చూడాలని వేడుకుంటున్నారు.

కల్వర్టు పనులను చేపట్టిన మున్సిపాలిటీ సిబ్బంది



కల్వర్టు నిర్మాణ పనులను చేపడుతున్న దృశ్యం

ఆర్మూర్ టౌన్, మే17(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 35వ వార్డు హుస్నాబాద్ కాలనీలో కల్వర్టు నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ అధికారులు చేపట్టారు. గతనెల 13న "కల్వర్టుపై గుంతను పూడ్చండి సారు" అనే కథనానికి మున్సిపల్ కమీషనర్ రాజు స్పందిం చి కల్వర్టు పనులను పరిశీలించారు. ప్రజల సౌకర్యార్థం కల్వర్టును నూతనంగా నిర్మించాలని మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 2లక్షలు నిర్మాణానికి కేటాయించారు. దీంతో కాంట్రాక్టర్ టెండర్‌ను దక్కించుకుని కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేసి వార్తను వెలుగులోకి తెచ్చిన ఆంధ్రజ్యోతికి ధన్యవాదాలు తెలిపారు.

ఈటలపై చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న యాసాడ నర్సింగ్ ముదిరాజ్

ఆర్మూర్ టౌన్, మే17(ఆంధ్రజ్యోతి) : పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిలు ఎంపీ ఈటల రాజేందర్‌పై చేసిన వాఖ్యాలను వెనక్కి తీసుకోవాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు యాసాడ నర్సింగ్ ముదిరాజ్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక వహించిన ఈటలను విమర్శిస్తే ఊరు కునేది లేదని రాష్ట్రంలో ఉన్న 60 లక్షల ముదిరాజ్‌లకు అండగా ఉన్న ఈటెలను పక్కకు తప్పించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని లేదంటే పుట్టగతులు లేకుండా పోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ యువజన అధ్యక్షుడు మందుల బాలు, గౌరవ అధ్యక్షుడు ఎల్లన్న, శీల శ్రీనివాస్, జక్కం కార్తీక్, తాడు ప్రసాద్, మందుల పోశెట్టి, బోజన్న, మందుల గంగారాం, సాంబడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి కొలతలు లేకుండా ఉపాధి కూలీలకు 200 రోజుల పని కల్పించాలి

ఏఐయూకేఎస్ నాయకుడు సారా సురేష్ డిమాండ్

కమ్మర్‌పల్లి,మే 17(ఆంధ్రజ్యోతి):కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న మహాత్మ గాంధీ జాతీయగ్రామీణ ఉపాదిహామీ పథకంలో కూలీలకు ఎలాంటి కొలతలు లేకుండా 200 రోజుల పని కల్పించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సారా సురేష్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని అమీర్‌నగర్ గ్రామశివారులోని అటవి ప్రాంతంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పథకం పనుల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో కొలతలు లేకుండా పనులచేయించేవారని ఉపాధి కూలీల చేత చెరువుల పూడికతీత పనులు చేయించి రైతులకు సరఫరాచేయించేవారని ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చి కూలీల కొలతలు మారాయని రక్తపుపల్ల మధ్య, గుట్టలపై పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ముత్తన్న, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్టు

రెంజల్,మే17(ఆంధ్రజ్యోతి): గత పదిహేను రోజుల క్రితం మండలంలోని బోర్గాం గ్రామానికి చెందిన గాండ్ల నారాయణ ఇంట్లో తాళం వేసి నిర్మల్‌లోని చుట్టాల ఇంటికి శుభకార్యానికి వెళ్లగా అర్ధరాత్రి సమయంలో తాళం పగులగొట్టి దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరిగిందని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనానికి పాల్పడుతున్న సుంకిని గ్రామానికి చెందిన రాజు, కామారెడ్డికి చెందిన కర్నెలింగం అనే ఇద్దరు వ్యక్తులు ఏప్రిల్ 15వ తేదిన బోర్గాంకు చెందిన గుండ్ల నారాయణ ఇంట్లో దొంగతనానికి పాల్పడంతో శనివారం రెంజల్ పోలీసులు వారిద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1.5గ్రాముల బంగారం, పదిగ్రాముల వెండి, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని జైలుకు పంపించడం జరిగిందని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. దొంగలను పట్టుకోవడానికి కృషి చేసిన ఏఎస్ఐ బాబురావు, కానిస్టేబుల్ విశాల్, రణధీర్‌లను ఎస్సై అభినందించారు.

అర్హులైన పేదలకే ఇళ్లు కేటాయించాలని నిరసన

ఆర్మూర్ రూరల్ , మే17(ఆంధ్రజ్యోతి) : ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ గ్రామంలో ఇందిర మ్మ ఇండ్లు అర్హులైన పేదలకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం గ్రామస్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు మై లారం రాము, తిరుపతి, ప్రకాష్, దేవకుమార్, ప్రసాద్, గంగాధర్, ఇందిరమ్మ ఇండ్ల ఆశావాహులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్

కమ్మర్‌పల్లి, మే 17: (ఆంధ్రజ్యోతి) మండలంలోని పలు బాదిత కుటుంబాలను బాల్కొండ కాంగ్రెస్ నియోజికవర్గ ఇన్ చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ శనివారం పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి, మార్కెట్ కమిటి చైర్మన్ పాలెపు నర్సయ్య, పూడిగెల ప్రవీన్, సంజీవ్ యాదవ్, కొమ్ముల రాజేందర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఇద్దరు నకిలీ వైద్యులపై కేసు నమోదు

నిజామాబాద్ అర్బన్, మే 17 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ నగరంలోని వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఎటువంటి డాక్టరేట్ పట్టా లేకుండా ఆస్పత్రులు నడుపుతున్న ఇద్దరు నకిలీ వైద్యులపై శనివారం కేసు నమోదు చేశామని ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. నగరంలోని బోధన్ రోడ్‌లో ఉన్నటువంటి ఫస్ట్ ఎయిడ్ హాస్పిటల్ నడుపుతున్న సందాని, ఖలీల్‌వాడిలోని లయన్స్ కంటి ఆస్పత్రిలో ఉన్న నకిలీ వైద్యుడు దొడ్డిముంటి సతీష్ ఎటువంటి డాక్టరేట్ పట్టా లేకుండా నిజామాబాద్‌లో ఆస్పత్రులు నడుపుతూ రోగులకు వైద్యాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఇంజక్షన్‌లు ఐవీ ఫ్లూట్స్ ఎక్కిస్తున్నట్టు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

తొర్లికొండలో వేంకటేశ్వర స్వామి మహోత్సవాలు

జక్రాన్‌పల్లి, మే17(ఆంధ్రజ్యోతి): మండలంలోని తొర్లికొండ గ్రామంలోని శనివారం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం మహోత్సవాలను భక్తులు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జాము నుంచే భక్తులు కొండపైకి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు , విడిసి సభ్యులు, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర ఆలయంలో పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాలు

బోధన్‌రూరల్,మే17(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని శ్రీ లక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాలలో శనివారం మూలమంత్ర హోమం కార్యక్రమం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మూల హోమం, నిత్య పూర్ణాహుతి, సహస్ర పారాయణం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎంపీని కలిసిన బీజేపీ మండల అధ్యక్షుడు

రెంజల్,మే17(ఆంధ్రజ్యోతి): బీజేపీ నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు శనివారం హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో ధర్మపురి అరవింద్‌ను కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వివిధ మండలాల నూతన అధ్యక్షులు ఎంపీని కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులను చర్చించడం జరిగిందని మండల అధ్యక్షులు యోగేష్ తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

బోధన్‌రూరల్,మే17(ఆంధ్రజ్యోతి): అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున మంజీర సరిహద్దు గ్రామాల నుండి అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టుకుని వారిపై కేసు నమోదు చేశామన్నారు. ఎటువంటి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుండెపోటుతో బీజేపీ కార్యకర్త మృతి

బోధన్‌రూరల్,మే17(ఆంధ్రజ్యోతి):బోధన్ పట్టణంలోని 16వ వార్డు రంగర్‌గల్లీకి చెందిన బీజేపీ కార్యకర్త మల్లెపూల గంగాధర్(40) శనివారం గుండెపోటుతో మృతి చెందినట్లు బీజేపీ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్ తెలిపారు. మృతుడు మల్లెపూల గంగాధర్ వరికోత మిషన్‌లో పని చేస్తాడని, శనివారం గుంటూరుజిల్లా నరసరావుపేటలో మధ్యాహ్నం భోజనం పార్సల్ తీసుకుని వస్తుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు.మల్లెపూల గంగాధర్ బీజేపీ పార్టీలో చురుకైనకార్యకర్త అని,ఆయనపార్టీ కోసం చేసిన కృషిని కొనియాడారు. ఆయన కుటుంబాన్ని భగవంతుడు ధైర్యానివ్వాలని కోరారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

● జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు


రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

బిచ్కుంద, మే 17 (ఆంధ్రజ్యోతి):అర్హులైనా పేద ప్రజలందరికి ప్రభుత్వ పథకాలు అమలవుతా యని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జాతీయరహదారి కందర్‌పల్లి నుండి మద్నూర్ మండలం రాచూర్ గ్రామానికి నిర్మిస్తున్న బీటీరోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. బిచ్కుందలో ఇందిరమ్మఇల్లు నిర్మాణానికి భూమి పూజ అనంతరం మార్కెట్ యార్డు ఆవరణలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి పై దృష్టిసారిస్తూనే ఆర్థికలోటు ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమపథకాలు అమ లుకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారని అన్నారు. సీఎం జుక్కల్ నియోజ కవర్గ అభి వృద్ధికి కావాల్సిన నిధులు అడి గిన వెంటనే మంజూరిస్తున్నట్లు తెలిపారు. ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా కాం గ్రెస్‌పాలన కొనసాగుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయ కులు మల్లిఖార్జున్ అప్ప షెట్కార్, పీసీసీ డెలిగేట్ సభ్యులు విఠల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులుగంగాధర్, వెంకట్రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, నాగ్‌నాథ్‌పటేల్, పాల్గొన్నారు.

మద్నూర్: నియోజకవర్గంలోని మారుమూల గ్రా మాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించడమే తన లక్ష్యమని జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శనివారం మద్నూర్ మండలంలోని రాచూర్ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. మారు మూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక గ్రామాలు వెనుకబడిపోతున్నాయని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉన్నట్లయితే అభివృద్ధితో పాటు ప్రజలు ఇబ్బం దులు లేకుండా ఉంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాం తాల లో బీటీ రోడ్ల నిర్మాణానికి గాను సిఆర్ఆర్ నిధులు మంజూరు చేసిన ట్లు వెల్లడించారు. జాతీయ రహదారి 161 కందర్ పల్లి నుంచి రాచూర్ వరకు 2.7కిలోమీటర్ల రోడ్డుకు మూడు కోట్లు మంజూరు అయినట్లు వెల్లడిం చారు. అదే విధంగా నియోజకవర్గంలోని ఆయా మండలాలకు 15 కోట్ల నిధులతో బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాలలో సిసి రోడ్లతో పాటు బీటీ రోడ్లు మం జూరయ్యా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ రవీందర్ బాబు, ఏఈ అరుణ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సాయిలు, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు హనుమాన్లు స్వామి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పరమేష్ పటేల్, నాయ కులు తుకారాం, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి


దివ్యాంగులు పునరావాసకేంద్రంలో పరికరాలను పరిశీలిస్తున్న దృశ్యం

భిక్కనూరు, మే 17(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని దివ్యాంగులు పునరావాస కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ సురేందర్ సూచించారు. శనివారం మండలకేంద్రంలోని దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ఆయన సం దర్శిం చారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఆటవస్తువులు పరిశీలించి ఫిజియోథెరపీ జరుగు తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రానికి ఎక్కువ మంది దివ్యాంగులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎం శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత


భూంపల్లిలో సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేస్తున్న దృశ్యం

సదాశివనగర్, మే 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని భూంపల్లి గ్రామానికి చెందిన జోగు చిన్న అంజయ్యకు మంజూరైనా సీఎం సహాయనిధి చెక్కును వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కరెట్లపల్లి దత్తురావు చేతుల మీదు గా అందజేశారు. గత కొన్నిరోజులుగా చిన్న అంజయ్య అనారోగ్యానికి గురై ఆసు పత్రిలో చికిత్స పొందడంతో విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు చొరవతో రూ.54వేల చెక్కును అందజేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సుంకరి నర్సింలు, గంప రాజయ్య, రాములు, నడిపి లింగం, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

భిక్కనూరు, మే 17(ఆంధ్రజ్యోతి):మండలంలోని కంచర్ల గ్రా మానికి చెందిన గంగాధర్ అనారోగ్యంతో శనివారం మృతిచెందగా అతని అం త్యక్రియల నిమిత్తం ఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుభాష్‌రెడ్డి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద అయిన గంగాధర్ అంత్యక్రియలకు ఎస్ఆర్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అంద జేయ్యడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో ఫౌండేషన్‌సభ్యులు అశోక్,కిషన్, నారాయణ,గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో భక్తుల పూజలు

బీర్కూర్, మే 17 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో కొలువు దీరిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అమ్మ వార్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం టీటీడీకి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. స్వామి వారిని అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా టీటీడీలో జరిగే నిత్యాన్నదాన కార్యక్రమానికి భక్తులు విరాళాలు అందజేశారు. బీర్కూర్‌కు చెందిన కొట్టూరి వీరయ్య 25 వేలు, దుర్కికి చెందిన దివిటి శ్రీనివాస్ యాదవ్ 51 వేల రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదా తలకు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఆలయ సన్నిధిలో మహా అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అప్పారావు, నరస రాజు, ఆలయ ప్రధాన అర్చకులు నందకిషోర్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


టీటీడీలో అన్నదాన కార్యక్రమం కోసం నగదును అందజేస్తున్న దృశ్యం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

● గ్రంథాల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి


బాణాపూర్‌లో ఇందిరమ్మ ఇంటికి మంజూరు పత్రాన్ని అందజేస్తున్న డీఆర్‌డీఏ పీడీ


అంతంపల్లిలో మంజూరు పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం.


దన్నూరులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్క్‌అవుట్ చేసిన హౌసింగ్ శాఖ ఏఈఈ

భిక్కనూరు, మే 17(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల మంజూరైనా లబ్ధిదారులు ఇళ్లను అధికారులు సూచించిన కొలతల ప్రకారం చేపట్టి త్వరగా పూర్తి చేయాలని గ్రంథాల సంస్థ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, డీఎల్‌పీవో శ్రీనివాస్ అన్నారు. శనివారం భిక్కనూరు మండలంలోని అంతంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు వారు భూమి పూజ నిర్వహించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులైనా ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, నాయకులు చిట్టెడి సుధాకర్‌రెడ్డి, కుంట లింగారెడ్డి, లింబాద్రి, సుదర్శన్, జీడీ భూపాల్, నాగరాజు, గంగారెడ్డి, పాల్గొన్నారు.

సదాశివనగర్: అల్యూమినియం ఫార్మ్ వర్క్ టెక్నాలజీతో ఇందిరమ్మ నమూనా ఇళ్ల నిర్మాణం నాణ్యతగా అత్యంత మన్నికగా ఉంటుందని ఎంపీడీవో సంతోష్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం పక్కన నూతన టెక్నాలజీతో నిర్మిస్తున్న ఇందిరమ్మ నమూనా ఇళ్ల స్లాబ్ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అల్యూమినియం ఫార్మ్ వర్క్ టెక్నాలజీతో షీర్‌వాల్, మొత్తం ఇంటిని కేవలం 15రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా జరుగుతుందన్నారు. నూతన టెక్నాలజీ ప్రకారం ఎలాంటి అవకత వకలకు తావులేకుండా ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. మండలంలో 625మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా ప్రస్తుతం 377మందికి అనుమతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. వజ్జపల్లిలో ప్రయోత్మకంగా 109మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మండలకేంద్రంలో అత్యధికంగా 82మందిని, దగ్గిలో అత్యల్పంగా నలుగురు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు.

మద్నూర్: ఉమ్మడి మద్నూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గాను భూమి పూజ కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి. శనివారం మద్నూర్ మండలంలోని దన్నూర్ గ్రామంలో ఒకటి, డోంగ్లి మండలం పెద్ద టాక్లీలో మూడు, లింబూర్,డోంగ్లి ఒకటి చొప్పున మార్క్ అవుట్ వేసినట్లు హౌసింగ్ ఏఈ వినీత్ తెలిపారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అన్నింటికీ త్వరలో మార్క్‌అవుట్ వేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మనోహర్,నాయకులు దేవిదాస్ పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: మండల కేంద్రంతో పాటు, మండలంలోని ఆయా గ్రామాలకు ఇందిరమ్మ పథకం కింద 108 ఇళ్లు మంజూరు కావడం జరిగిందని వీటి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మండల ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలానికి ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు మంజూరయినందున లబ్ధిదారులు తొందరగా ఇళ్లు నిర్మించుకునే గ్రామంలో గల ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారంతో నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. రానున్న రోజుల్లో వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున వర్షాలు కురిస్తే పనులకు అంతరాయం కలుగుతుందని, వెంటనే పనులు జరిగేలా కృషి చేయలన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు ఎవరికైతే మంజూరయ్యాయో వారు నిర్మాణాలు చేసుకునేలా వారిని మోటి వేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్:ఎల్లారెడ్డి మండల పరిధిలోని మీసాన్‌పల్లిగ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో పరిశీలించి మార్క్అవుట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీసన్‌పల్లి గ్రామంలో మొదటిప్రాధాన్యత కలిగిన 8మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. విడతలవారీగా అర్హులైనా వారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని లబ్ధిదారులకు సూచించడం జరిగిందన్నారు. నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసుకుని ప్రభుత్వ సహకారం పొందాలన్నారు.కార్యక్రమంలో కార్యదర్శి రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంద్యాల నగేష్,ఇంద్రవ్వ, సంగమేశ్వర్, రాజ్యలక్ష్మీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


సదాశివనగర్‌లో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇల్లు

తాడ్వాయి: మండలంలోని బ్రాహ్మణపల్లి, తాడ్వాయి, కరడ్ పల్లి, ఎర్ర పహాడ్, దేవాయిపల్లి గ్రామాల్లో శనివారం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసినట్లు మండల అధికారి సయ్యద్ సాజిద్ అలీ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అర్హులైన ప్రతీ ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పైడి రాజేశ్వర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు తూర్పు రాజేంద్ర ప్రసాద్, మంగలి రాజశేఖర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకులు దత్తాత్రి, మాజీ వార్డుమెంబర్ జంగం లింగం, కొడేకంటి నారాయణ, మరాఠి రమేష్, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలోని బాణాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి డీఆర్‌డీఏపీడీ సురేందర్ భూమి పూజ చేశారు. మండలంలో ఇళ్లు లేని ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని నిర్మించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, ఎంపీవో మలహరి పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

పల్లె దవాఖానలో ప్రారంభమైన చికిత్సలు



ఆసుపత్రి భవనం వద్ద వైద్యులు, సిబ్బంది

దోమకొండ, మే 17(ఆంధ్రజ్యోతి):మండలంలోని ముత్యంపేట గ్రామంలో నూతనంగా ఆరోగ్య ఉప కేంద్రం భవనాన్ని ప్రభుత్వ నిధులు రూ.20 లక్షలు, ముత్యంపేట గ్రామానికి చెందిన మేరుగు రవీందర్‌రెడ్డి రూ.15 లక్షలు దాత సహకారంతో బిల్డింగ్ పూర్తి చేశారు.అయితే ఆంధ్రజ్యోతిలో వచ్చిన బిల్డింగ్ నిర్మించారు..అప్పగించడం మరిచారు.ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖాన భవనం అనే కథనాలకు సంబంధిత శాఖ అధికారులు స్పందించారు.

● పల్లె దవాఖానలో చికిత్సలు ప్రారంభం

ముత్యంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం భవనంలో చికిత్సలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి భానుప్రియ తెలిపారు. ఆసుపత్రికి ప్రతి రోజు వివిధ రకాల రోగులు సుమారు 25 నుంచి 30 మంది వరకు వస్తున్నట్లు తెలిపారు. వారికి చికిత్సలు అందించి, మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే గర్భిణి స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు అందుబాటులో ఉంటూ చికిత్సలు అందించడం జరగుతుందని ఆమె వివరించారు.

వివాహితపట్ల అస్యభ్యంగా ప్రవర్తించిన ఒకరిపై కేసు

లింగంపేట, మే 17 (ఆంధ్రజ్యోతి): లింగంపేట మండలంలోని పర్మల్ల గ్రామానికి చెందిన లెగ్గల రాజు మండలంలోని ముస్తాపూర్‌కు చెందిన ఒక వివాహితపట్ల అస భ్యంగా ప్రవర్తిస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో లెగ్గల రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్‌రావు తెలిపారు. లెగ్గల రాజు వివాహిత ఇంటికి తరుచుగా వెళ్లతూ ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురిచేస్తున్నాడని అతనిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆమె శుక్రవారం ఫిర్యాదు చేయడంతో శనివారం విచారించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలియజేశారు.

ప్రతీ ఒక్కరు హైపర్‌టెన్షన్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

భిక్కనూరు, మే 17(ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు హైపర్ టెన్షన్ పట్ల అవగాహన కలిగి ఉండాలని భిక్కనూరు మండల వైద్యాధికారిణి యేమి మా అన్నారు. శనివారం మండలకేంద్రంతో పాటుగా మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రపంచ హైపర్ టెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు వైద్యాధికారిణి మాట్లాడుతూ హైపర్ టెన్షన్ వంశపరంగా, వయస్సు పెరగడం, ఎక్కువ గా తలనొప్పి, చూపులో తిప్ప లు, ఛాతి నొప్పి, మలబద్ధకం ఉంటే వెంట నే వైద్యులను సంప్రదించాల న్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు దివ్య, హెచ్‌ఈవో వెంకటరమణ, హెల్త్ సూపర్‌వైజర్ సువర్ణ, రాజమణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల చేసుకోవాలి


నాగిరెడ్డిపేట మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల

నాగిరెడ్డిపేట, మే 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లో అడ్మిషన్ల కోసం విద్యా ర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ కోరారు. నాగిరెడ్డి పేట మోడల్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులో ఒక్క గ్రూపులో 40 సీట్లు చూపుతున్న 160 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అడ్మిషన్ల కోసం పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తులు చేసుకోవడానికీ ఈ నెల 20న చివరి తేది అనిఆయన తెలిపారు. ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యా బోధనతో పాటు పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులను ఉచితంగా అందజేస్తామన్నారు. విద్యార్థులకు ఈఏపీసెట్, ఎన్ ఈఈ టీ కోచింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం ఉంటుందని ఆయన తెలిపారు. అడ్మిషన్లను ఎస్సెస్సీ మెరిట్ ప్రకారం తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వృద్ధుడి అదృశ్యం

దోమకొండ, మే 17(ఆంధ్రజ్యోతి):మండలంలోని గొట్టిముక్కుల గ్రామానికి చెందిన కొత్తొల్ల ఎల్లయ్య(53)అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లాడని, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించలేదని తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కుటుంబీకులు తెలిపారు.

దోమకొండలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

దోమకొండ, మే 17(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో పలుగడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నరేష్, ప్రవీణ్ తెలిపారు.శనివారం క్రికెట్ పోటీలను మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అనంత్‌రెడ్డి ప్రారంభించారు. క్రికెట్ టోర్నమెంట్‌మండలంలో ఉన్నటువంటి యువతకు మాత్రమే వర్తించునని తెలిపారు. మొదటి బహుమతి రూ. 5555, రెండవ బహుమతి రూ. 3333 ప్రైజ్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, బాల్‌రాజు, సిద్దరాములు, శేఖర్, పాల్గొన్నారు.

పెద్దమల్లారెడ్డి ఉన్నత పాఠశాలలో
గుర్తుతెలియని వ్యక్తుల వీరంగం

● కిటికీలు, కుర్చీలు ధ్వంసం


ధ్వంసమైన కుర్చీలు, కిటికీలు

భిక్కనూరు, మే 17(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు పాఠశాల గదుల తాళాలను పగులగొట్టి వస్తువులను చిందరవందర చేసి ధ్వంసం చేసినట్లు గ్రామస్థులు శనివార ం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలకు సెలవులు ఉండటంతో పాఠశాఆలను ఎవరు పట్టించుకోవడం లేదని, గ్రామంలోని పాఠశాలల గదుల తాళాలను పగుళగొట్టి తరలగతి గదులలో ట్యూబ్ లైట్లను, కిటీకీలను ధ్వంసం చేసి కుర్చీలను, పాఠ్యపుస్తకాలను చిందరవందరగా పాడేశారని, వారినిగుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

భూ భారతి విచారణ ఉత్తర్వుల తయారి త్వరిత గతిన పూర్తి చేయాలి: కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్

లింగంపేట, మే 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా స్వీకరించిన లింగంపేట మండలంలో భూ భారతి దరఖాస్తుల విచారణ, ఉత్తర్వుల తయారి త్వరిత గతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్ అన్నారు. ఆయన శనివారం లింగంపేట తహసీల్ కార్యాలయంలో భూ భారతి క్షేత్రస్థాయి 9టీంలతోను, అదనపు కలెక్టర్ విక్టర్, సబ్‌కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీవో ప్రభాకర్, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్, తహసీల్దార్ సురేష్‌లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి దరఖాస్తుల విచారణ వేగవంతం చేసి పాజిటివ్, నెగటివ్ ఉత్తర్వులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.

చిరుత దాడిలో ఆరు మేక పిల్లలు మృతి

లింగంపేట, మే 17 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని మాలోత్‌సంగ్యానాయక్ తండాలో శుక్రవారం చిరుత దాడిలో ఆరు మేకపిల్లలు మృతి చెందినట్లు తండా వాసులు తెలిపారు. మేకల మందపై చిరుత పడడంతో మేకలు, మేకల కాపరులు పారిపోయారని దీంతో చిరుత మేక పిల్లలను కొరి వేసినట్లు వారు తెలిపారు, అటవి శాఖ అధికారులు చిరతను బందించి జూపార్కుకు తరలించాలని తాండావాసులు కోరుతున్నారు. నష్టపోయిన రైతుకు నష్టపరిహారం అందించాలని వారు కోరుతున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

● 14 మంది అదుపులోకి తీసుకున్న పోలీసులు


స్వాధీనం చేసుకున్న బైక్‌లు

నసురుల్లాబాద్, మే 17 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలోని సంఘం గ్రామ శివారులోని బహిరంగ ప్రదేశంలో శుక్రవారం సాయంత్రం పోలీసులు పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఎనిమిది బైక్‌లు, ఒక సెల్‌ఫోన్, 4,500 రూపాయలను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ఎక్కడైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నా, పేకాట ఆడుతున్న వారి సమాచారం పోలీసులకు అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఎస్ఐ వెంట పోలీసు సిబ్బంది, కానిస్టేబుల్ రమేష్, శ్రీధర్, గౌరి ఉన్నారు.

తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్‌గా సంపత్‌గౌడ్

లింగంపేట, మే 17 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలానికి చెందిన మాజి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్‌కు తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్‌గా నియమిస్తూ జాగృతి అధ్యక్షురాలు కవిత నియమక పత్రాన్ని అందజేశారు. జాగృతి కార్యకర్తలను చేతన్యం చేస్తామన్నారు.